
# రేపు బర్దీపూర్‌కు బండి సంజయ్ రాక

**ఝరాసంగం, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:**
జిల్లాలోనే ఆధ్యాత్మిక కేంద్రంగా బాసిల్లుతున్న మండలంలోని బర్దీపూర్ గ్రామంలోని దత్తగిరి ఆశ్రమాన్ని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ కుమార్ దర్శించుకోనున్నట్లు ఆశ్రమ పీఠాధిపతి 108 వైరాగ్య శిఖమణి అవదూతగిరి మహారాజ్, మహంత్ శ్రీ సిద్దేశ్వరానందగిరి మహారాజ్, దత్తగిరి మహారాజన చారిటబుల్ ట్రస్టు చైర్మన్ అల్లాడి వీరేశం గుప్తాలు సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. ఆశ్రమంలో కొనసాగుతున్న శ్రీ దత్తగిరి మహారాజ్ శతజయంతి ఉత్సవాల్లో బండి సంజయ్ కుమార్ పాల్గొని ఆశ్రమంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వివరించారు. గత 80 రోజులుగా ఆశ్రమంలో నిత్యం అతి రుద్రము, రుద్ర సహిత దత్త యజ్ఞం, ఓం నవశివాయ శతకోటి యజ్ఞం, గోపూజ తదితర పూజా కార్యక్రమాలు కొనసాగుతున్నట్లు వారు వివరించారు.



మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

## విద్యాధరిలో ఘనంగా శనిత్రయోదశి వేడుకలు

**వర్గల్, ఫిబ్రవరి 18 (ప్రభాతవార్త):**
ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వర్గల్ శ్రీ విద్యా సరస్వతీ క్షేత్రంలో గల శనైశ్చరా లయంలో శనివారం శనిత్రయో దశి వేడుకలను ఘనంగా నిర్వహించారు. జంట నగరాలతో పాటు వివిధ ప్రాంతాల నుండి తరలి వచ్చిన భక్తజనం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జరిగి న సామూహిక తైలా భిషేకంలో పాల్గొని శనైశ్వరునికి తైలాభిషేకం నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపక చైర్మన్ యాయవరం చంద్రశేఖరశర్మ సిద్ధాంతి నేతృత్వంలో ఆలయానికి తరలివచ్చిన భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ వేదపండితులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



శనైశ్వరునికి తైలాభిషేకం చేస్తున్న భక్తులు

## శివ నామస్మరణతో
# మార్మోగిన ఆలయాలు

### ఘనంగా మహాశివరాత్రి వేడుకలు.. ఆలయాల్లో భక్తుల పూజలు



సమావేశంలో మాట్లాడుతున్న వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు

## ప్రజల ఆరోగ్యానికి ప్రభుత్వం పెద్దపీట

**-కరస్‌గుత్తిలో 30 పడకల ఆస్పత్రి ప్రారంభం**
**వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు**

**నాగల్‌గిద్ద, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రజల ఆరోగ్యానికై ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందని రాష్ట్ర వైద్య ఆరోగ్య, ఆర్థిక శాఖ మాత్యులు తన్నీరు హరీష్‌రావు సూచించారు. సంగారెడ్డి జిల్లా నాగల్‌గిద్ద మండలంలోని కరస్‌గుత్తిలో శనివారం 30 పడకల ఆస్పత్రిని మంత్రి హరీష్‌రావు ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి, జడ్పీ చైర్మన్ మంజుశ్రీ జైపాల్‌రెడ్డి, కలెక్టర్ డాక్టర్ శరత్‌లతో కలిసి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ గత పాలకుల హయాంలో ప్రభుత్వ ఆసుపత్రులలో సరైన సౌకర్యాలు లేకపోవడంతో ప్రజలు సర్కారు దవఖానాకు పోయేందుకు జంకే వారని, ఇప్పుడు కార్పోరేట్ ఆస్పత్రులను తలదన్నేలా ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు. గ్రామ గ్రామానికి వెళ్లి ప్రజలకు కంటి పరీక్షలు చేయిస్తున్న ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. ఉగాది పర్వదినం తరువాత మహిళా గర్భిణులకు కేసిఆర్ న్యూట్రీషన్ కిట్టును పంపిణి చేయనున్నట్లు ప్రకటించారు. కార్యక్రమంలో ఎంపిపి అధ్యక్షులు మోతిబాయి రాథోడ్, జడ్పీటిసి సభ్యులు రాజు రాథోడ్, సర్పంచ్ సంజీవరెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పందరి, ఆయా శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## దేవుళ్ళకు పంగనామాలు పెట్టొద్దు

**-మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్**



స్వామివారికి పట్టు వస్త్రాలు తీసుకెళ్తున్న పొన్నం ప్రభాకర్

**హుస్నాబాద్‌రూరల్, ఫిబ్రవరి18, ప్రభాతవార్త**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దేవుళ్ళకు పంగనామాలు పెట్టవద్దని కరీంననగర్ మాజీ ఎంపి కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు. శనివారం రోజున మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని హుస్నాబాద్ మండలంలోని పొట్లపల్లి శ్రీ స్వయంభూ రాజరాజేశ్వర ఆలయంలో స్వామివారిని దర్శించికుని పట్టు వస్త్రాలు సమర్పించారు. ఆలయానికి వచ్చిన పొన్నంకు ఆలయ అర్చకులు, గ్రామ సర్పచ్ దేవసాని సుశీల పూర్ణకుంభంతో స్వాగతం పాలికారు. ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించడమే కాకుండా దేవుళ్ళకు ఇచ్చిన హామీలను సైతం విస్మరిస్తున్నారని మండిపడ్డారు. హుస్నాబాద్ నియోజకవర్గం సిద్దిపేట జిల్లాలో కలిపి అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని నమ్మబలికి ఎక్కడి సమస్యలు అక్కడే వొదిలేశారన్నారు. ప్రసిద్ధిగాంచిన పొట్లపల్లి రాజరాజేశ్వర దేవాలయాన్ని వేములవాడ, కొండగట్టు, ధర్మపురి, కాళేవశ్వరం దేవాలయాల సరహాలో అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి మెంబర్ కేడం లింగమూర్తి, సింగిల్ విండో చైర్మెన్ బొలిశెట్టి శివయ్య, పార్టీ జిల్లా కార్యదర్శి చిత్తారి రవిందర్, పార్టీ మండల అధ్యక్షుడు బంక చందు, అక్కన్నపేట మండల అధ్యక్షుడు జంగపల్లి ఐలయ్య, హుస్నాబాద్ వైస్ఎంపిపి దేవసాని నిర్మలనరసింహారెడ్డి, నాయకులు చింతకింది శంకర్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఫసల్‌వాది ఆలయంలో మంత్రి హరీష్‌రావు పూజలు

**సంగారెడ్డి మున్సిపాలిటి ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:**
సంగారెడ్డి మండలం ఫసల్‌వాది గ్రామం పరిధిలోని జ్యోతిర్వాస్తు విధ్యాపీఠం వారు శనివారం శివరాత్రి సందర్భంగా సైకతలింగార్చన మహోత్సవం కార్యాక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమానికి రాష్ట్ర ఆర్థిక మంత్రి హరీష్‌రావు, రాష్ట్ర మహిళాకమీషన్ చైర్మేన్ వి. సునితాలక్ష్మారెడ్డి, డిసిసిబి ఉమ్మడి మెదక్‌జిల్లా ఉపా ధ్యాక్షులు పట్నం మాణిక్యంలు ముఖ్యఅతిథులుగా హజరై పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అలయ నిర్వాహకులు అతిథిలను ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం పూజలు నిర్వ హించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎ.శరత్, సంగారెడ్డి మున్సిపల్ చైర్‌పర్సన్ బొంగుల విజయలక్ష్మిరవి, డిసిఎంఎస్ చైర్మేన్ శివకుమార్, నాయకులు నక్క నాగరాజు గౌడ్, మోహన్, అలయ వ్యవస్థాపకులు ఉమా మహేశ్వర సిద్దాంతి పాల్గోన్నారు.



ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న మంత్రి హరీష్‌రావు, నాయకులు



మల్లన్న ఆలయానికి తరలివచ్చిన భక్తులు



అమ్మవారిని బోనాలతో ఊరేగింపుగా వెళుతున్న భక్తులు

**పాపన్నపేట, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:** మహాశివరాత్రి పర్వదినాన్ని పురష్కరించుకుని మండలంలోని ఏడుపాయల్లో శనివారం జాన పదుల జాతర జోరుగా ప్రారంభం అయింది. రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖామాత్యులు తన్నీరు హరీష్‌రావు అమ్మవారికి పట్టు వస్త్రాలు అందించి ఉత్సవాలను ఉత్సాహంగా ప్రారంభించారు. ఆలయానికి ఆయా ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు చేరుకుని సల్లంగ చూడే మాయమ్మ దుర్గమ్మ అంటూ భక్తులు వేడుకోవడం కానవచ్చింది. ఆయా ప్రాంతాల నుంచి ఆలయానికి ప్రతి 10 నిమిషాలకు ఒక బస్సు వచ్చేలా 150 బస్సులను నడిపేలా ప్రణాళికలు చేశారు.

### అద్భుతంగా ఆలయ అలంకరణ

జాతర మహోత్సవాలను, మహాశివరాత్రి పర్వదినాలను పురష్కరించుకుని వనదుర్గా భవాని మాత ఆలయాన్ని, ఆలయ పరిసరాలను, అమ్మవారి మండపం, ధ్వజస్థంభం, ఆలయ జాలీలను రంగు రంగు పూలతో అద్బుతంగా అలంకరించారు. అమ్మవారిని బంగారు కిరీటం, నగలతో అందంగా అలంకరించారు. ఆలయం ముందర మంజీరా నదిలో శివుడి విగ్రహాన్ని ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. అమ్మవారిని దర్శించుకున్న భక్తులు శివుడిని దర్శించుకుని భక్తితో తన్మయులవుతున్నారు. ఆలయంలో మూడు రోజుల పాటు జాతర మహోత్సవాలను తిలకించేందుకు సదూర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చే అవకాశాలు ఉండటంతో మెదక్ జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని పర్యవేక్షణలో మెదక్ డిఎస్‌పి సైదులు ఆధ్వర్యంలో 750 మంది పోలీసు అధికారులు, సిబ్బందితో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. జాతరలోని ఆయా ప్రాంతాల్లో బిగించిన సీసీ కెమెరాల ద్వార పోలీసు అధికారులు బందోబస్తును పర్యవేక్షిస్తున్నారు. నదీపాయల వద్ద గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచారు. ఏదేమైనా వనదుర్గామ్మ జాతర ఉత్సవాలను ఘనంగా ప్రారంభం అయ్యాయని చెప్పవచ్చు.



ఎంపి బిబి పాటిల్‌కు పూర్ణకుంభంతో స్వాగతం పలుకుతున్న జంగమ స్వాములు

### శివనామ స్మరణతో మార్మోగిన కొమురవెల్లి మల్లన్న ఆలయం

**కొమురవెల్లి, చిన్నకోడూరు, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:**
మహా శివరాత్రి పర్వదిన వేడుకలను ప్రజలు అత్యంత భక్తి శ్రద్దలతో శనివారం ఘనంగా జరుపుకున్నారు. కొమురవెల్లి మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో శివాలయాలు శివ నామ స్మరణతో దద్దరిల్లాయి. మండల కేంద్రంలోని శ్రీ కొమురవెల్లి మల్లికార్జున్‌స్వామి దేవాలయంలో శివరాత్రి సందర్భంగా భక్తులు వేలాది సంఖ్యలో తరలి రావడంతో ఆలయం భక్త జనంతో నిండిపోయింది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ ఇవో బాలాజీ, అలయ చైర్మన్ గీస బిక్షపతి ఆధ్వర్యంలో తగు ఏర్పాట్లు చేశారు. ఆలయంలో రుద్రాభిషేక ం సేవ కార్యక్రమాలు నిర్వహించారు. ఉత్సవాల సందర్భంగా శివసత్తుల పూనకాలు, బోనాల ఊరేగింపు, ఒగ్గు కళాకారుల నృత్యాల ఆలయం దద్దరిల్లింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు పట్టిష్టమైన బందో బస్తు ఏర్పాటు చేశారు.

**సలేంద్రిలో ..**

చిన్నకోడూరు మండల పరిధిలోని మెట్టుపల్లి గ్రామ పంచాయతీ మదిర సలేంద్రిలోని శివాలయంలో మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి జలాభిషేకం చేశారు. పరమేశ్వరుని అనుగ్రహంతో జిల్లా సుభిక్షంగా ఉండాలని అకాంక్షించారు. భక్తి శ్రద్ధలతో ఉపవాస దీక్షతో అ పరమేశ్వరుని అనుగ్రహం పొంది జిల్లా ప్రజల, భక్తుల కోర్కెలు నెరవేరి సుఖ:సంతోషాలతో ఉండాలన్నారు.

### శివుని అనుగ్రహంతో ప్రాంతమంతా సస్యశ్యామలంగా ఉండాలి

**చిన్నకోడూరు, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త :**
మహా శివుని అనుగ్రహంతో ఈ ప్రాంతమంతా సస్యశ్యామలంగా ఉండాలని సిద్దిపేట జిల్లా పరిషత్ చైర్మన్ వేలేటీ రోజాశర్మ అన్నారు. మండల పరిధిలోని చంద్లాపూర్ గ్రామంలోని శివుని అలయంలో శివరాత్రి పర్వదినం సందర్భంగా స్వామి వారికి జలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ సిఎం కెసిఆర్ సరాధ్యంలో మంత్రి హరీష్‌రావు చొరవతో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. రైతులకు సాగు నీరు అందించడం జరిగిందన్నారు. రైతుల ముఖాల్లో చిరునవ్వు చూడడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ ప్రాంతమంతా సరిసంపదలతో ప్రజలందరూ అరోగ్యంగా ఉండాలని శివున్ని ప్రార్థించినట్లు తెలిపారు.



అమ్మవారి దర్శనానికి బారులు తీరిన భక్తులు

### జనసంద్రంగా మారిని సంగమేశ్వర ఆలయం

**ఝరాసంగం, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:** మహాశివరాత్రి పర్వదినాన్ని పురష్కరించుకుని శనివారం మండల కేంద్రమైన ఝరాసంగంలో పార్వతీ దేవి సమేతంగా కొలువున్న శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి వారి ఆలయం జనసంద్రంగా మారింది. జిల్లాలోని ఆయా ప్రాంతాలతో పాటు కర్ణాటక, మహారాష్ట్ర ప్రాంతాల నుంచి భక్తులు తమ పిల్లాపాపలతో ఆలయానికి చేరుకోవడంతో ఆలయ పరిసరాలను భక్తులతో కిటకిటలాడాయి. ఆలయానికి చేరుకున్న భక్తులు అమృతగుండంలో పుణ్యస్నానాలు ఆచరించి దైవ దర్శనం చేసుకున్నారు. ఆలయానికి ఎంపి బిబి పాటిల్, ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావులు చేరుకోవడంతో ఆలయ మర్యాదలతో అర్చకులు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. ఆలయాన్ని, పరిసరాలను రంగు రంగు విద్యుత్ దీపాలు, రంగు రంగు పూలతో అందంగా అలంకరించడంతో శోభాయమానంగా మారింది. శివదీక్షా పరులు ఆలయానికి చేరకుని తమ మొక్కులు చెల్లించుకుని దైవదర్శనం చేసుకున్నారు. స్వామి వారిని డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్, సిడిసి చైర్మన్ ఉమాకాంత్ పాటిల్ తదితర ప్రముఖులు ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ పరిసరాల్లో పోలీసులు ప్రత్యే నిఘా ఏర్పాటు చేశారు.



కేతకి ఆలయంలో దర్శనానికి బారులు తీరిన భక్తుల దృశ్యం

## గజ్వేల్‌లో ఘనంగా శివరాత్రి మహోత్సవం



పార్థివేశ్వరస్వామి కళ్యాణం నిర్వహిస్తున్న దృశ్యం

**గజ్వేల్, ఫిబ్రవరి 18 (ప్రభాతవార్త):**
గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని ప్రజలు మహాశివరాత్రి పర్వదినంను పురస్కరించుకొని శనివారం పట్టణంలో గల శివాలయాలకు వెళ్ళి భక్తిశ్రద్దలతో పూజలు నిర్వహించడం జరిగింది. గజ్వేల్ పట్టణంలో గల శ్రీ సీతారామ ఉమామహేశ్వరాల యం, అన్నపూర్ణేశ్వరాలయం, ప్రజ్ఞాపూర్‌లోని శ్రీ పార్థివేశ్వరాలయంతో పాటు పలు ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. శివరాత్రి సందర్భంగా ఉపవాసం ఉన్న భక్తులు సాయంత్రం ఆలయాలకు వెళ్ళి పూజలు నిర్వహించిన అనంతరం ఉపవాస దీక్షలను విడిచారు.

### ఘనంగా పార్థివేశ్వరస్వామి కళ్యాణం

శివరాత్రి పర్వదినంను పురస్కరించుకొని ప్రజ్ఞాపూర్‌లో గల పార్థివేశ్వరస్వామి ఆలయంలో స్వామివారి కళ్యాణం భాజాభజంత్రీలు, వేదపండితుల మంత్రోశ్చరణలు, భక్తజనుల మధ్య వైభవంగా నిర్వహించారు. ఇందులో భాగంగా గణపతి పూజ, పుణ్యాహావచనము, సామూహిక అభిషేకాలు, శ్రీ లలిత సహస్రనామ పారాయణం చేశారు. అలాగే రాత్రి జాగరణలు, భజనలు, వివిధ కార్యక్రమాలు నిర్వహించగా మఠం నవీన్‌కుమార్ మహేశ్వరులచే సుంకుపూజ, భద్రకాళి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులతో పాటు గ్రామ పెద్దలు, భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## ఖాదర్ ఖాన్ మృతి పట్ల పోలీసులపై చర్యలు

**జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని**

**మెదక్ మున్సిపాలిటీ, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:**
శనివారం నాడు మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ పి రోహిణి ప్రియదర్శిని మాట్లాడుతూ ఖాదర్ ఖాన్ మృతికి సంబంధించి శాఖపరమైన చర్యలు తీసుకున్నామని, ఈ సంఘటనకు సంబంధించి మెదక్ పట్టణ ఇన్స్పెక్టర్, ఎస్ రాజశేఖర్, ఇద్దరు కానిస్టేబుళుళ తక్షణమే ఐజి ఆఫీస్‌కు రిపోర్ట్ చేయమని సమాచారం ఇవ్వడమైనదని, అవసరమైన క్రమశిక్షణా చర్యల కోసం ఐజికి నివేదిక పంపించామని ఎస్పీ ప్రియదర్శిని శనివారం నాడొక ప్రకటనలో తెలియజేశారు.

## హుస్నాబాద్ డిపోను అభివృద్ధి చేస్తాం

**ఎమ్మెల్యే సతీష్‌కుమార్**

**హుస్నాబాద్‌రూరల్, ఫిబ్రవరి18, ప్రభాతవార్త**
హుస్నాబాద్ బస్‌డిపోను అభివృద్ధి చేసి లాభాల బాటలో నడిపేలా కృషి చేస్తానని హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్ అన్నారు. శనివారం రోజున హుస్నాబాద్ నుండి హైదరాబాద్ వెల్లేందుకు రెండు నూతన సూపర్ లగ్జరీ బస్సు లను జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం తమ పార్టీ నాయ కులు ప్రజాప్రతినిధులతో కలసి బస్సులో టికెట్టు తీసుకుని కొంత దూరం ప్రయాణం చేశారు. అనంతరం మాట్లాడుతూ హుస్నాబాద్ డిపో ఎత్తివేతకు కుట్ర జరుగుతుందని, అందులో భాగంగానే బస్సులు లేకుండా చేస్తున్నారని రాద్ధాంతం చేసిన ప్రతిపక్షాలు ఇప్పుడు రెండు కొత్త లగ్జరీ బస్సులు ఎలా వచ్చా యో సమాదానం చెప్పాలన్నారు. ఈ బస్సుల్లో ఒక్కటి హుస్నాబాద్ నుండి జనగాం, యాదగిరిగుట్ట మీదుగా హైదరాబాద్ నడపాలని, మరొకటి హుస్నాబాద్ నుండి సిది ఇపేట, ప్రజ్ఞాపూర్ మీదుగా సికింద్రాబాద్‌కు నడపాలని డిఎంతో పాటు అధికారు లతో మాట్లాడుతున్నామన్నారు. అడగగానే హుస్నాబాద్ డిపోకు రెండు సూపర్‌లగ్జరీ బస్సులు ఇప్పించిన మంత్రి హరీష్‌రావుకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలు ప్రతిపక్షాల మాటలు నమ్మిమోసపోవద్దని, హుస్నాబాద్ బస్‌డిపో ఎట్టిపరిస్థి తిలో పోనివ్వనని, డిపోకు డిపో మేనేజరుతో పాటు మరిన్ని నూతన బస్సులు సమకూర్చుతామన్నారు. హుస్నాబాద్ నుండి నడుస్తున్న ఈ బస్సులను ప్రయాణికులు సద్వినియోగం చేసుకో వాలన్నారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ మున్సిపల్ చైర్‌ప ర్సన్ ఆకుల రజితవెంకన్న, వైస్ చైర్మెన్ అనిత శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిపి లకావత్ మానససుభాష్, కౌన్సిలర్లు కొంటి నళినిరవి, బోజు రమాదేవి రవిందర్, వాల సుప్రజనవీన్‌రావు, బొల్లి కల్పన శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీపట్టణ అధ్యక్షుడు అన్వర్, మండల అధ్యక్షుడు వంగ వెంకటరామిరెడ్డి పాల్గొన్నారు.




బస్సులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సతీష్‌కుమార్



పట్టు వస్త్రాలు సమర్పిస్తున్న ఎమ్మెల్యే

## స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే

**హుస్నాబాద్, ఫిబ్రవరి18, ప్రభాతవార్త**
మహాశివరాత్రి సందర్భంగా శుక్రవారం రోజున శైవ క్షేత్రాలు భక్తులతో కిటకిటలాడాయి. అధిక సంఖ్యలో భక్తులు దేవాలయాలకు తరలివచ్చి తమ మొక్కులు చెల్లించుకున్నారు. వేకువ జాము నుండే స్వామి వారిని దర్శించుకునేందుకు భక్తులు క్యూకట్టారు. దర్శనం కోసం ఆలయానికి వచ్చిన భక్తులకు అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేశారు. హుస్నాబాద్ పట్టణంలోని మరకత లింగేశ్వరస్వామితో పాటు హుస్నాబాద్ మండలంలోని పొట్లపల్లి శ్రీ స్వయంభూ రాజరాజేశ్వర స్వామి వారిని హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్ దర్శించుకుని స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయాలకు వచ్చిన ఎమ్మెల్యే సతీష్‌కుమార్‌కు ఆలయాల అర్చకులు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. గ్రామ సర్పంచ్ దేవసాని సుశీల, హుస్నాబాద్ ఎంపిపి లకావత్‌మానససుభాష్, వైస్ ఎంపిపి దేవసాని నిర్మల నరసింహారెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న, వైస్ చైర్మెన్ అయిలేని అనితశ్రీనివాస్‌రెడ్డి, నేషనల్ లేబర్ కోఆపరేటీవ్ డైరెక్టర్ దండుగుల రాజ్యలక్ష్మి, అక్కన్నపేట ఎంపిపి మాలోతు లక్ష్మిభీలునాయక్, హుస్నాబాద్ కౌన్సిలర్లు కొంకటి నళినిరవి, బోజు రమాదేవి రవిందర్, గోవిందరవి, వాల సుప్రజనవీన్‌రావు, బొల్లి కల్పన శ్రీనివాస్, బిఆర్ఎస్ హుస్నాబాద్ మండల అధ్యక్షుడు వంగ వెం కటరామిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు అన్వర్, అక్కన్నపేట మండల అధ్యక్షుడు పెసరు సాంబరాజు పాల్గొన్నారు.

### పట్టు వస్త్రాలు సమర్పించిన మున్సిపల్ చైర్‌పర్సన్

హుస్నాబాద్ పట్టణంలోని సిద్దేశ్వర గుట్టపై శివాలయంలో మహాశివరాత్రి సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజిత వెంకన్న స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలందరూ ఆయు రారోగ్యాలతో ఉండాలని ఆభగవంతున్ని వేడుకున్నట్లు తెలిపారు.


రుద్రారంలోని సంఘమేశ్వర ఆలయంలో కొలువైన శివలింగం

## వైభవంగా సోమేశ్వర స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు

**చిన్నశంకరంపేట,ఫిబ్రవరి 18,ప్రభాతవార్త:**
నాలుగురోజుల పాటు చిన్నశంకరంపేట పట్టణంలోని సోమేశ్వర స్వామి దేవాలయం బ్రహోత్స వాలు శనివారం వైభవంగా ప్రారంభమైయ్యాయి. మొదటి రోజు గణపతి పూజ, రుద్రాభిషేకం, కుంకుమార్చణ వంటి కార్యక్ర మాలు నిర్వహించినట్లు ఆలయ అభివృద్ధి కమిటి సభ్యులు తెలి పారు. ఈ ఉత్స వాల్లో పట్టణ సర్పంచ్ రాజిరెడ్డి పాల్గోని ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఆలయానికి వచ్చే భక్తుల కు సకల సౌకర్యాలు ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలి పారు. గజగట్లపల్లి, చందాపూర్, జంగరాయి, కోండాపూ ర్, మల్లుపల్లి, గవ్వలపల్లి, కామారం తదితర గ్రామల నుండి భక్తులు స్వామి వారిని దర్శించుకోని ఉపవాసాన్ని విడి చారు. అలాగే మండల పరిధి రుద్రారం గ్రామంలోని సంఘమేశ్వర స్వామి ఆలయంలో శివుడికి పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ జీవన్, రుద్రారం సర్పంచ్ మంచాల లక్ష్మణ్, ఆలయ అభివృద్ధి కమీటి సభ్యులు, పాలక వర్గం సభ్యు లు, వివిధ గ్రామాల భక్తు లు పెద్ద ఎత్తున పాల్గోన్నారు.

## పలు పరికరాలు అందజేసిన మహేష్‌గుప్త


ల్యాప్‌టాప్ అందజేస్తున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, సునితారెడ్డి, మహేష్‌గుప్త

**శివ్వంపేట, ఫిబ్రవరి18 ప్రభాతవార్త:**
శివ్వంపేట మండలంలోనే ప్రజల బాంధవుడిగా పేరు ప్రఖ్యాతలు సం పాదించుకున్న మండల జెడ్పీటీసీ సభ్యులు పబ్బా మహేష్‌గుప్త శనివారం పలువురికి వివిధ రకాల పరికరాలు బహుకరించారు. ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, రాష్ట్ర మహిళా కమీషన్ చైర్ పర్సన్ సునితారెడ్డి చేతుల మీదుగా అంద జేశారు. మండలంలోని గుండ్లపల్లి గ్రామానికి చెందిన వికలాంగుడైన విద్యా వంతుడు నాగరాజు గౌడ్‌కు ల్యాప్‌టాప్‌ను బహుకరించారు. శివ్వంపేటకు చెందిన క్రీడాకారులకు క్రికెట్, వాలీబాల్ కిట్లను అందజేశారు. ప్రతి ఇంటికి వాటర్ బబుల్లను కూడా పంపిణీ చేశారు. మహిళా సంఘం సభ్యులు కుట్టు మిషన్లు కూడా బహుకరించడం జరిగింది. ఈ సందర్భంగా అక్కడికి వచ్చిన బాధిత కుటుంబాలకు 5 వేల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు. గ్రామ పంచాయితీ పరిధిలోని 5వ వార్డులో మం చినీటి బోరును వేయించడం జరిగింది. మండల కేంద్రమైన శివ్వంపేటలో సీసీ కెమెరాల ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నారు. అదేవిధంగా బీఆర్ఎస్ యువ నాయకులు ప్రణీత్‌రెడ్డి ఆధ్వర్యంలో కొనుగోలు చేసిన 10 సైకిళ్లను గోమారం గ్రామంలో విద్యార్థినిలకు అందజేయడం జరిగింది. ఇటువంటి మహోన్నత కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన మహేష్‌గుప్తకు కృతజ్ఞతలు తెలిపారు.

## బగళాముఖి శక్తిపీఠంలో మహేష్‌గుప్త ప్రత్యేక పూజలు


బగళాముఖి శక్తిపీఠంలో పూజలు నిర్వహిస్తున్న మహేష్‌గుప్త

**శివ్వంపేట, ఫిబ్రవరి18 ప్రభాతవార్త:**
ప్రముఖ సంఘ సేవకులు, ప్రజల ఆరాధ్య దైవంగా పేరు సంపాదిం చుకున్న శివ్వంపేట మండల జెడ్పీటీసీ సభ్యులు పబ్బా మహేష్‌గుప్త తన జన్మదినం సందర్భంగా తన కుటుంబ సభ్యులతో కలిసి అత్యంత శక్తిపీఠంగా పేరుగాంచిన ఈ ప్రాతంలో నెలకొల్పిన శ్రీ బగళాముఖి శక్తిపీ ఠంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకు ముందు శక్తిపీ ఠం ఉపాసకులు శాస్త్రుల వెంకటేశ్వర శర్మ ఆధ్వర్యంలో అర్చకులు మహే ష్‌గుప్తకు ఘన స్వాగతం పలికారు, ఏ రాష్ట్రంలో లేని విధంగా ఇక్కడ ప్రతిష్టింపబడ్డ ఈ శక్తిపీఠంలో అమ్మవారిని దర్శించుకొని మొక్కులు చెల్లిం చుకోవడం అదృష్టంగా భావిస్తున్నానని మహేష్‌గుప్త మీడియాతో మాట్లా డుతూ అన్నారు. అమ్మవారి దీవెనలు ప్రతి ఒక్కరికీ ఉండాలని వేడుకున్న ట్లు చెప్పారు. ప్రత్యేక పూజలు నిర్వహించిన వెంకటేశ్వరశర్మ మహేష్ గుప్తను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో చాకరిమెట్ల దేవస్థానం ఫౌండర్ చైర్మన్ ఆంజనేయశర్మ, టీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షులు సుధీర్‌రెడ్డి, పబ్బా రమేష్ స్వరూప దంపతులు, నాయకులు వంజరి కొండల్, ఖదీర్, గౌరీశంకర్, ముద్దగళ్ల రాజు, భాసంపల్లి కృష్ణాగౌడ్, గౌరీశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## చింతప్రభాకర్ ఆయురారోగ్యాలతో ఉండాలి

**సదాశివపేట, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:**
సదాశివపేట మండల పార్టీ తరపున పార్టీ అధ్యక్షులు పెద్దగొల్ల ఆంజనేయులు మండలంలోని కంబాలపల్లి గ్రామంలో శ్రీ లక్ష్మివెం కటేశ్వర స్వామి ఆలయంలో రాష్ట్ర హ్యాండ్లూమ్ డెవలప్మెంట్ కార్పోరేషన్ చైర్మన్ చింతప్రభాకర్ గత కొన్ని రోజులుగా అనారోగ్యానికి గురైన విషయం తెలిసిందే. ఇప్పుడు ఆరోగ్యంగా ఆస్పత్రి నుండి డిశ్చా ర్జ్ అయినందుకు వారి ఇంటి ఇలవెల్పు అయినటువంటి శ్రీ లక్ష్మివెం కటేశ్వర స్వామి ఆల యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఇంకా ఆరోగ్యంగా కుదుటప డాలని ప్రత్యేకంగా మొక్కులు చెల్లించుకున్నారు. చింతప్రభాకర్ ఆస్పత్రి నుండి డిశ్చార్జ్ అయినందుకు గ్రామ ప్రజలకు మండలంలోని కార్యకర్తలకు అన్న దాన కార్యక్రమం నిర్వహించారు. ఎంపిపి తొంట యాదమ్మ, సర్పంచుల ఫోరం అధ్యక్షులు నవీన్, సీనియర్ నాయకులు, ఎంపిటిసి సత్యనా రాయణ, పార్టీ ప్రధాన కార్య దర్శి ఆరిఫోద్దిన్, ఎంపిటిసిలు సునిత సుధా కర్, అల్లం లలిత, సర్పం చులు శ్రీహరి, లక్ష్మారెడ్డి, కుమార్, అశోక్, రమేష్, నరేష్‌గౌడ్, శేఖర్, మాజీ సర్పంచ్ సత్యం, నాయకులు మనోహర్, విజయభాస్కర్‌రెడ్డి, రాజు, రాందాస్, విఠల్‌రెడ్డి, అంజిరెడ్డి, వీరయ్య, సురేష్, చోటుమి యా, శ్రీనివాస్, నర్సి ములు తదితరులు పాల్గొన్నారు.


శ్రీలక్ష్మివెంకటేశ్వర స్వామి ఆలయంలో పూజలు చేసిన దృశ్యం


జలహనుమాన్ ఆలయంలో శ్రీజలాంజనేయస్వామి పూజల్లో పాల్గొన్న భక్తులు


శివలింగానికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న దృశ్యం


మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా శివాలయంలో అభిషేకం చేయడానికి బారులు తీరిన భక్తులు


మల్లికార్జుస్వామికి ప్రత్యేక పూజలు చేస్తున్న అసెంబ్లీ బిజెపి కన్వీనర్ రాధామల్లేష్‌గౌడ్

# భక్తిశ్రద్ధతో మహాశివరాత్రి

**వెల్దుర్తి, ఫిబ్రవరి18 ప్రభాతవార్త:**
ఉమ్మడి వెల్దుర్తి మండల వ్యాప్తంగా శివరాత్రి పర్వదినం సందర్భంగా శనివారం భక్తులు శివాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించడంతో ఆలయాలు శివ నామ స్మర ణతో మారుమ్రోగాయి. మండల కేంద్రమైన వెల్దుర్తిలోని రాజరాజేశ్వర ఆలయం, శివాలయం, బస్వాపూర్‌లోని మల్లన్నగుట్టలో భక్తులు అశేషంగా పాల్గొని శివునికి అభిషే కాలు నిర్వహించారు. పూలు, పండ్లతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయాన్నే ఉపవాస దీక్షలు చేపట్టిన భక్తులు ఆలయాల వద్దకు చేరుకుని శివ నామ స్మరణతో సాయంత్రం వేళ ఉపవాస దీక్షలను విరమించారు. మా సాపేటలోని రామలింగేశ్వర స్వామి ఆలయంలో నర్సిం హారెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివరాత్రిని పురస్కరించుకొని పండ్ల దుకాణాల వద్ద భక్తులు బారులు తీరారు.

### కొల్చారంలో..

**కొల్చారం, ఫిబ్రవరి17 ప్రభాతవార్త:**
కొల్చారం మండల వ్యాప్తంగా శనివారం మహా శివరాత్రి పర్వ దినాన్ని ప్రజలు భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. ఉదయాన్నే ఉపవాస దీక్షలు చేపట్టి సాయంత్రం వేళల్లో ఆలయాలకు చేరుకుని దీక్షలను విరమించారు. మండల కేంద్రమైన కొల్చారంలోని శివాలయం, వీరభద్ర ఆలయం, హనుమాన్ ఆలయాలలో భక్తులు ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయాలన్నీ ఆధ్యాత్మిక శోభను సంతరించుకుని శివ నామ స్మరణతో మారుమ్రోగాయి. శివాలయంలో ఉపవాస దీక్షలు చేపట్టిన భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు పండ్లను పంపిణీ చేశారు. అలాగే మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లోని ఆలయాల్లో కూడా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం వేళల్లో ఉపవాస దీక్షలను విరమించారు.

### పెద్దశంకరంపేటలో..

**పెద్దశంకరంపేట, ఫిబ్రవరి18 ప్రభాతవార్త:**
మహా శివరాత్రి సందర్భంగా మండల పరిధిలోని కొప్పోల్ ఉమా సం గమేశ్వర దేవాలయం శనివారం శివనామ స్మరణతో మారుమ్రోగింది. ఉదయం నుండే స్వామి వారిని దర్శించుకునేందుకు భక్తులు బారులు తీరా రు. జాతర ఉత్స వాల్లో భాగంగా రెండవ రోజు స్వామి వారికి వేద పండి తుల మంత్రోచ్ఛరణల మధ్య రుద్రాభిషేకం నిర్వహించారు. అదేవిధంగా భక్తులు స్వామివారికి అభిషేకాలతో పాటు ప్రత్యేక పూజలు నిర్వ హిం చారు. ఆలయ ఆవరణలో మహిళలు దీపారాధన చేశారు. స్వామి వారిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ కమిటీ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. ఈ ఏర్పాట్లపై భక్తులు సంతోషం వ్యక్తం చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ బాలరాజు ఆధ్వర్యంలో పోలీసులు పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేశారు.

### మల్లికార్జున్వామికి ప్రత్యేక పూజలు

**నర్సాపూర్, ఫిబ్రవరి 18.ప్రభాతవార్త:**
మండల పరిదిలోని గొల్లపల్లి గ్రామంలోని శ్రీ కేతకీ బ్రమ రాంబిక సహిత మల్లికార్జనస్వామి ఆలయంలో మహ శివరాత్రి పర్వదినాన్ని మరియు శరివారం పురస్కరించు కొని నర్సాపూర్ అసెంబ్లీ బిజెపి కన్వీనర్ వాల్దాస్ రాధామల్లేష్‌గౌడ్ అధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఈమేరకు ఆలయ పూజారి హరిప్రసా ద్‌శర్మ వేద మంత్రాల మధ్యన శ్రీ మల్లికార్జునస్వామికి అభిషేకం తో పాటు ప్రత్యేక పూజలు చేశారు. నర్సాపూర్ అసెంబ్లీ బిజెపి కన్వీనర్ వాల్దాస్ రాధామల్లేష్‌గౌడ్, ఆలయ పూజారి హరిప్రసాద్ శర్మ , గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

### మహాశివరాత్రి పర్వదిన వేడుకలు

**నర్సాపూర్, ఫిబ్రవరి 18.ప్రభాతవార్త:**
నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని నర్సాపూర్ పట్టణంలో మహాశివరాత్రి పర్వదినాన్ని ప్రజలు భక్తులు నియమ నిష్టలతో, భక్తి శ్రద్దలతో ఘనంగా జరుపుకు న్నారు. స్థానిక శివాలయంలో ఆలయ పూజారి, వీరప్ప గురూజి అధ్వర్యంలో మహాశివుఏడికి అభిషేకాలు చేయ డం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ పూజారి వీరప్ప గురూజీ మాట్లాడుతూ మహాశివరాత్రి పండగను పురస్క రించుకొని ఈ శివాలయానికి భక్తులు బ్రహ్మీమూహుర్తం ఉదయం 4 గంటల ఉండి అబిషేకాలు ప్రత్యేక పూజలు చేయడం జరిగిందని తెలిపారు. ఈమహాశివరాత్రి నాడు శివుడికి ఉదయం, మధ్యహ్నం, రాత్రి లింగోద్భవ సమ యంలో అభిషేకాలు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈమేరకు ఈ శివాలయంలో అబిషేకానికి భక్తులు బారులు తీరారు. ఈమేరకు నర్సాపూర్‌లోని శివాలయంలోతో పాటు బస్టాండ్ హనుమాన్ ఆలయంలో సైతం మహాశివరాత్రి పండగ సందర్బంగా శ్రీ ప్రసన్నాం జనేయస్వామికి ప్రత్యేక పూజలు చందన లేపనం వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈమేరకు నర్సాపూర్ లో మహాశివరాత్రి పండగ సందర్బంగా ప్రజలు, భక్తులు రోజంతా ఉపవాస దీక్ష లు చేపట్టి ఈ శివాలయంలో ఉపవాస దీక్షలను విరమింపచేయడం తో పాటు భజన కార్యక్రమం జరిగింది. ఈమేరకు నర్సాపూర్‌లో మహాశివరాత్రి పండగను ఘనంగా జరుపుకున్నారు.

### జలహనుమాన్ ఆలయంలో...

**నర్సాపూర్, ఫిబ్రవరి 18 .ప్రభాతవార్త:.**
నర్సాపూర్ మెదక్ ప్రధాన రోడ్డులోని పెద్దచింతకుంట గ్రామ శివారులో వెలిసిన జలహనుమాన్ ఆలయంలో శనివారం మహాశిరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీజలాంజనేయస్వామికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను. అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ మేరకు భక్తులు భక్తి శ్రద్దలతో నియమ నిష్టలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాలను ఆలయ పూజారి రాధాకృష్ణాశర్మ, శివ,రాజు పంతుళ్ళ అధ్వర్యం లో వేద మంత్రాల మధ్యన జలాంజనేయస్వామికి జలాబి షేకం, పంచామృతాబిషేకం, చందన లేపనం, వంటి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ కమిటీ చైర్మ న్ వడ్ల సుధాకర్‌చారి హాజరైన భక్తులకు తీర్థ ప్రసాదాల ను వితరణ చేశారు. ఈమేరకు మధ్యాహ్నం దాతలు నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు పాల్గొని అన్నదానాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలోఆలయ పూజారి రాధాకృష్ణాశర్మ, శివ,రాజు పంతుళ్ళు, ఆలయ కమిటీ చైర్మన్ వడ్ల సుధాకర్‌చారి, బిక్షపతిగౌడ్, మాణ య్య, మోహన్, సుధాకర్ భక్తులు పాల్గొన్నారు.

### ఆధిపత్యాన్ని, మూఢత్వాన్ని ప్రతిఘటించడమే

# భాగ్యరెడ్డి వర్మకు నివాళి



సంగారెడ్డిలో భాగ్యరెడ్డి వర్మ వర్థంతిని నిర్వహిస్తున్న దృశ్యం

**సంగారెడ్డి మున్సిపాలిటీ, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:**
అన్ని రకాల ఆధిపత్యాలను, మనువాదాన్ని ప్రతిఘటించడం ద్వారా మహ నీయుల లక్ష్యాలు సాధించుకోవాలని సంఘ సంస్కర్త భాగ్యరెడ్డి వర్మ చూపిన మూఢనమ్మకాలను పారద్రోలే కార్యక్రమాలు ముందుకు తీసుకెళ్లాలని స్వేచ్ఛ జేఏసి రాష్ట్ర నాయకులు వై అశోక్ కుమార్, కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మాణిక్యం, టిజీవో జిల్లా అధ్యక్షులు డాక్టర్ వైద్యనాథ్, టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి అనుమల రామచందర్, టిఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి సాయిలు, ప్రజా సంఘాల నాయకులు సిహెచ్ రాములు, మార్పు కళా మండలి వ్యవస్థాపకులు ఎన్ఆర్ ప్రశాంతి, టిజేఎస్ నాయకురాలు లక్ష్మి, సంజీవయ్య, సంగమేశ్వర్, న్యాయవాదులు రామారావు, దర్శన్‌లు పాల్గొన్నారు. శనివారం నాడు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ పక్కన మహనీయుల విగ్రహాల వద్ద సంఘసంస్కర్త, అట్టడుగు వర్గాలకు చదువు కోసం మూడ విశ్వా సాలు వంటి దురాచారాలను వ్యతిరేకంగా పెద్దఎత్తున కృషి చేసిన భాగ్యరెడ్డి వర్మ వర్ధంతి సందర్భంగా భాగ్యోదయం పేరుతో 10వ తరగతి టెక్స్ట్ బుక్‌లోని భ్యాగరెడ్డి వర్మ జీవిత పాఠం బహిరంగ బోధన కార్యక్రామాన్ని స్వేచ్ఛ జేఏసి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన భాగ్యరెడ్డి వర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ పాఠ్యాంశాన్ని తెలుగు టీచర్ చంద్రమోహన్ బోధించారు. అనంతరం వారు మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లా కోటరిగి దళిత టీచర్ మల్లికార్జున్‌పై పెట్టిన కేసుల్లో ఈ పాఠం బోధించారనేది కూడా ఒక కారణమన్నారు. అందుకు ఈ రోజు రాష్ట్రమంతటా ఈ పాఠం బహిరంగ బోధన జరుపుతున్నట్లు వారు తెలిపారు. రాజ్యాంగం ఆర్టికల్ 51 ప్రకారం భారతీయ పౌరులందరు శాస్త్రీయ దృక్పథం కలిగి ఉండాలన్నారు. అభ్యుదయ శక్తులు ఐక్యంగా మనుస్మృతి భావా లనను తుదముట్టించి రాజ్యాంగాన్ని ఈ దుండగుల నుండి రక్షించాలన్నారు. వేదాలలో లేని దళితులను మనువాదులు శృష్టించి ఆది హిందువులను అంట రాని వారీగా మార్చారని, చదువులేని వారీగా చేసి దాసులుగా చేశారని, విజ్ఞానం తోనే వారి ఆటలను ఎదుర్కోవాలని వారు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు అశోక్, బాంసెఫ్ జిల్లా అధ్యక్షులు కెంపుల రాజు, పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు సురేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపా ధ్యక్షులు మహేష్, వివిధ ప్రజా సంఘాల నాయకులు బస్వరాజ్, పవన్, శివకు మార్, ప్రవీణ్, దాస్, లక్ష్మయ్య, మాణయ్య, భాస్కర్, అంజయ్య, సాయి తేజ, వెంకట్రాజయ్య, జగన్నాథం, నాసర్పటేట్, పుండరీకం, విష్ణువర్ధన్, బుచ్చయ్య, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి జర్నలిస్టుకు డబుల్ బెడ్‌రూమ్‌లు ఇవ్వాలి

**అల్లాదుర్గం, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:**
ప్రజల కోసం నిరంతరం పాటుపడే అర్హులైన ప్రతి జర్నలిస్టుకు ఇళ్ల స్థలాలు, డబుల్ బెడ్ రూమ్‌లు ఇవ్వాలని అల్లాదుర్గం నియోజకవర్గ సాధన సమితి అధ్యక్షులు కంచరి బ్రహ్మం డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శనివారం విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ ప్రజ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి పరిష్కరించడంలో కీలకంగా పనిచేసే జర్నలిస్టులకు ఇప్పటివరకు ఏ ప్రభుత్వం కూడా న్యాయం చేయలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అందోల్ నియోజకవర్గంలోని టేక్మాల్, అల్లా దుర్గం, వట్‌పల్లి, రేగోడ్, పుల్కల్, మునిపల్లి, అందోల్ మండలాల జర్నలి స్టులకు ప్రభుత్వ ఇప్పటివరకు ఇళ్ల స్థలాలు, డబుల్ బెడ్ రూమ్‌లు ఇవ్వక పోవడం విచారనకం అన్నారు. జర్నలిస్టు కోటాలో ఎమ్మెల్యేగా ఎన్నికై జర్న లిస్టులకు నాలుగేళ్లుగా ఇండ్ల స్థలాలు, డబుల్ బెడ్ రూమ్‌లు కేటాయిం చడంపోవడం ఆయన పనితీరుకు నిదర్శనమన్నారు. ఇటీవల అందోల్ మం డలంలోని కొందరు జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇచ్చి అక్రిడేషన్ కలిగిఉండి ఎన్నో ఏళ్ళుగా జర్నలిస్టుగా పనిచేస్తున్న కొందరికి కక్ష సాధింపుగా ఇండ్లస్థలాలు ఇవ్వకపోవడం ఏమిటని బ్రహ్మం ప్రశ్నించాడు. మెదక్ మహిళా ఎమ్మెల్యే పద్మా దేవేందర్‌రెడ్డి నియోజకవర్గంలో జర్నలిస్టుల సమస్యలను గుర్తించి వందకు పైగా డబుల్ బెడ్ రూమ్‌లు ఇచ్చి జర్నలిస్టులకు న్యాయం చేసిందని, జర్నలిస్టు పక్షాన ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ఆయన తెలిపారు. మెదక్ ఉమ్మడి జిల్లాలోని జహీరాబాద్, మెదక్‌లో జర్నలిస్టులకు డబుల్ బెడ్ రూమ్‌లు కేటాయించిన ఎమ్మెల్యేలను చూసైనా ఈ ప్రాంత జర్నలిస్టులకు న్యా యం చేయాలని ఆయన కోరారు. నాలుగేళ్లుగా కాల యాపన చేసి మొక్కుబడిగా కక్ష సాధింపుతో సీనియర్లైన జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వక పోవడం అన్యాయం అని, ఏ నియోజకవర్గంలో లేని రాజకీయం అందోల్‌లో ఎందుకని, ఇప్పటికైన అర్హులైన ప్రతి జర్నలిస్టుకు ఇండ్ల స్థలాలు, డబుల్ బెడ్ రూమ్‌లు కేటాయించాలని ఆయన కోరారు. లేని పక్షంలో జర్నలిస్టుల తరుపున పోరాటాలకు సిద్ధంగా ఉన్నామన్నారు.

### అబాకస్ జీనియస్ పోటీల్లో ఎలేట్ విద్యార్థి ప్రతిభ

అబాకస్ ఆర్థమెటిక్ జీనియర్ పోటీలు 2022లో నగరానికి చెందిన ఎలేట్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో నాల్గవ తరగతి చదువుతున్న కర్రి క్రాం తి మనస్వి ఒకటవ రన్నరప్‌గా నిలిచింది. ఒకటి నుంచి ఐదవ తరగతి విద్యార్థులకు నిర్వహించిన ఈ పోటీలు జాతీయ స్థాయిలో నాలుగు రౌం డ్లలో జరిగాయి. మొత్తం 253 మంది విద్యార్థులు జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కాగా తుదిదశకు 15 మందిని ఎంపిక చేశారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న అంజిరెడ్డి

## కెసిఆర్ డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఎక్కడా?

**బిజెపి రాష్ట్ర సీనియర్ నాయకుడు అంజిరెడ్డి**

**గుమ్మడిదల, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:**
సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గంలోని గుమ్మడిదల మండల పరిధిలోని రామిరెడ్డిబావి గ్రామంలో బిజెపి రాష్ట్ర పార్టీ, జిల్లా పార్టీ ఆదేశాల మేరకు "ప్రజాగోష బిజెపి భరోసా" కార్యక్రమంలో భాగంగా రామిరెడ్డిబావి శక్తి కేంద్ర స్ట్రీట్ కార్నర్ మీటింగ్‌లో రాష్ట్ర బిజెపి సీనియర్ నాయకులు ముఖ్య అతిథిగా అంజిరెడ్డి పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా అంజిరెడ్డి మాట్లా డుతూ టిఆర్ఎస్ పాలనలో ప్రజలకు డబుల్ బెడ్ రూమ్‌లు ఇస్తానని మోసం చేసి గద్దెనెక్కిన కెసిఆర్ మీ డబుల్ బెడ్‌రూమ్ ఎక్కడ ఎంతమందికి ఇచ్చారో చెప్పాలని అన్నారు. అదే విధంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 15 ఫైనాన్స్ కమిషన్ నాలుగు సంవత్స రాలలో రామిరెడ్డిబావి గ్రామపంచాయతీకి 8,35,311 రూ. (ఎనిమిది లక్షల ముప్పై ఐదువేల మూడు వందల పదకొండు రూపాయలు) ఎఆర్ఈజిఎ ద్వారా 46,67,000 రూ. (నలబై ఆరు లక్షల అవరై ఏడు వేల రూపాయలు) నేరుగా బ్యాంక్ ఖాతాలో డబ్బుల వేయడం జరిగిందన్నారు. ఈ డబ్బులతోటే గ్రామాల్లో అభివృద్ధి చేయడం జరిగిం దన్నా రు. కానీ రాష్ట్ర ఖజానా నుంచి ఒక్క రూపాయ ఇచ్చింది లేదన్నారు. రానున్న ఎన్నికల్లో బిజెపిని గెలపిస్తే ప్రజలందరికీ ఉచిత వైద్యం, ఉచిత విద్య, అదే విధంగా ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద ఇల్లు కట్టుకోవడానికి రుణ సదు పాయం కల్పిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షు లు యాదగిరి, బిజెవైఎం మండల అధ్యక్షులు అంజిరెడ్డి, బిజెపి మండల ప్రధా న కార్యదర్శి రాఘవరెడ్డి, శక్తి కేంద్రం ఇంఛార్జ్, బూత్ అధ్యక్షులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సునితా లక్ష్మారెడ్డి

## సేవా సంకల్పం గల గొప్ప వ్యక్తి మహేష్‌గుప్త

**- ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, సునీతా లక్ష్మారెడ్డి**

**శివ్వంపేట, ఫినరబవరి18 ప్రభాతవార్త:**
నేటి సమాజంలో నిరుపేదలకు నిత్యం సేవలు అందిస్తున్న సేవా సంకల్పం గల వ్యక్తిగా శివ్వంపేట జెడ్పీటీసీ సభ్యులు పబ్బా మహేష్‌గుప్త పేరు సంపా దించుకుంటున్నారని నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, రాష్ట్ర మహి ళా కమీషన్ చైర్ పర్సన్ సునితా లక్ష్మారెడ్డిలు అన్నారు. శనివారం శివ్వం పేటలో నిర్వహించిన జెడ్పీటీసీ సభ్యులు మహేష్‌గుప్త జన్మదిన వేడుకల కార్యక్రమానికి వారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మదన్‌రెడ్డి, సునితారెడ్డిలు మాట్లాడుతూ మండలంలోని ఏ గ్రామంలో చూసినా మహేష్‌గుప్త చేస్తున్న సేవా కార్యక్రమాలే కనిపిస్తున్నాయన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రాగౌడ్, నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ మురళీ యాదవ్, జెడ్పీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్, మండల పార్టీ అధ్యక్షులు రమణాగౌడ్, పీఏసీ ఎస్ చైర్మన్ వెంకట్రామిరెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ గొర్రె వెంకట్‌రెడ్డి, కౌన్సి లర్ అశోక్‌గౌడ్, పంబాల భిక్షపతి, శివకు మార్, సర్పంచి శ్రీనివాస్‌గౌడ్, ఉప సర్పంచి ఆర్. పద్మా వెంకటేష్, టీఆర్ ఎస్వీ జిల్లా అధ్యక్షులు సుదీ ర్‌రెడ్డి, నాయకులు పిట్ల సత్యనారాయణ, పోతుగంటి రంగారెడ్డి, బేడి రాజుకుమార్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అబీబ్‌ఖాన్, సీనియర్ నా యకులు పబ్బా రమేష్‌గుప్త, పైడి శ్రీధర్‌గుప్త, సేవారత్న అవార్డు గ్రహీత బండారి గంగాధర్, వేణుగోపాల్‌రెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షులు లావణ్య మాధవరెడ్డి, బీసీ సెల్ అధ్యక్షులు శ్రీనివా స్‌గౌడ్, యువత అధ్యక్షులు పవన్‌కుమార్ గుప్త, వంజరి కొండల్, ఖదీర్, షేక్ అలీ, అశోక్, లక్ష్మీనర్సయ్య, ముద్దగళ్ల రాజు, గౌరీశంకర్ ఉన్నారు.


## ఖాదిర్ ఖాన్ మృతికి కారణమైన వారిని శిక్షించాలి

**-మాజీ ఎమ్మెల్యే శశిధర్‌రెడ్డి**

**మెదక్ అర్బన్, ఫిబ్రవరి18 ప్రభాతవార్త:**
పోలీసుల లాఠీ దెబ్బలకు గాయాలై మృతి చెందిన ఖాదిర్ ఖాన్ మృతికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని మెదక్ మాజీ ఎమ్మెల్యే శశిధర్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మెదక్ పట్టణా నికి చెందిన మహమ్మద్ ఖాదిర్ ఖాన్‌ను దొంగతనం నెపంతో పోలీసులు కొట్టి గాయపర్చడం వల్లనే ఖాదిర్ ఖాన్ మృతి చెందాడని ఆరోపించారు. ఇందుకు కారణమైన వారిని కఠినంగా శిక్షించడంతో పాటు మృతుడి కుటుం బాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. మృతుడి కుటుంబానికి ప్రభుత్వ ఉద్యోగంతో పాటు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని కోరారు.

## వివాహేతర సంబంధం నేపథ్యంలోనే హత్య

**డిఎస్పీ బీమ్‌రెడ్డి**


విలేకరులతో మాట్లాడుతున్న డిఎస్పీ బీమ్‌రెడ్డి

**పటాన్‌చెరు, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:**
ఈ నెల 13వ తేదీన జరిగిన మహిళా హత్య కేసులో నిందితున్ని అరెస్ట్ చేసి మీడియా సమావేశంలో పోలీసులు వారిని హాజరుపరిచారు. అక్రమ సంబంధం నేపథ్యంలోనే మహిళను బాలచందర్ హత్యచేసినట్లు పటా న్‌చెరు డిఎస్పీ భీమ్‌రెడ్డి విలేకరుల సమావేశంలో తెలిపారు. నిందితుడు బాలచందర్ పోలీసులకు తనపై అనుమానం రాకుండా దృశ్యం సినిమా తరహాలో తిరుపతి వెళ్లినట్లు బుకాయించాడు. పోలీసులు మృతురాలు చరవాణి (సెల్‌ఫోన్) కాల్ డేటా ఆధారంగా నిందితున్ని అరెస్ట్ చేసి రిమాండుకు తరలించారు. ఈ సందర్భంగా డిఎస్పీ బీమ్‌రెడ్డి మాట్లాడుతూ తొందరగా ఈ కేసును చేధించిన సిఐ సురేందర్‌రెడ్డికి పోలీసు సిబ్బందికి అభినందనలు తెలిపారు. ఈ మీడియా సమావేశంలో సిఐ సురేందర్‌రెడ్డి, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మంచినీటి బాటిళ్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

## లక్ష మంచినీటి బాటిళ్లు పంపిణీ

**హుస్నాబాద్‌టౌన్, ఫిబ్రవరి18, ప్రభాతవార్త**

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శనివారం రోజున మండలంలోని పొట్లపల్లి గ్రామంలో శ్రీ స్వయంభు రాజరాజేశ్వరస్వామి దేవాలయంలో దర్శనానికి వచ్చే భక్తులకు దాహాన్ని తీర్చేందుకు ఆచార్య జయశంకర్‌సేవా సమితి ఆధ్వర్యంలో ఉచితంగా మంచీనీటి బాటిళ్ళను సేవా సమితి సభ్యులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత మూడు నెలలుగా ఈ సేవా సమితి ద్వార వివిధ సామాజిక సేవా కార్యక్రమాలలో ప్రజలకు మంచీనీరు అందిస్తున్నామని, అందులో భాగంగానే నేడు దేవాలయానికి వచ్చే భక్తుల దాహాన్ని తీర్చేందుకులక్ష మంచీనీటి బాటిళ్ళు ఉచితంగా పంపిణీ చేసినట్లు తెలిపారు. మానవ సేవయే మాదవ సేవా అనే నినాదంతో వివిధ సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తూ సంస్థ అధ్యక్షుడు కందుకూరి జగదీశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో రానున్న రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఆలయానికి వచ్చిన భక్తులకు ఉచితంగా మంచీనీరు అందించడం సంతోషంగా ఉందన్నారు.

## కోహెడ పోలీస్‌బాస్‌కు పొలిటికల్ పంచ్ !?

**హుస్నాబాద్, ఫిబ్రవరి18, ప్రభాతవార్త**

హుస్నాబాద్ పోలీస్‌శాఖ పరిధిలోని కోహెడ పోలీస్‌స్టేషన్‌కు చెందిన ఎస్ఐ గడ్డం నరేందర్‌రెడ్డికి పొలిటికల్ పంచ్ పడనున్నట్లు విశ్వసనీయ సమాచారం. మండలానికి చెందిన అధికార పార్టీ నేతలకు అనుకూలంగా వ్యవహరిస్తూ వారు చెప్పే పనులను తూచ తప్పకుండా చేయాలనే ఒత్తిడికి గురి చేస్తుండటంపై సదరు పోలీస్‌బాస్ న్యాయంవైపు మొగ్గు చూపుతున్న దరిమిలా ఇది రుచించని అధికార నేతలు ఎలాగైనా ఈ పోలీస్ అధికారిని కోహెడ నుంచి పంపించి వేయాలని అధికారపార్టీ నియోజకవర్గ బాస్‌తోపై తీవ్రంగా యత్నిస్తున్నట్లు వినికిడి. కోహెడ మండలానికి చెందిన అధికారపార్టీ ప్రజాప్రతినిధులతో పాటు నామినేటెడ్ పదవులు కలిగిన నేతలు సైతం నియోజకవర్గ బాస్‌పై ఒత్తడి తీసుకువస్తూ తీవ్ర ప్రయత్నాలను సాగిస్తున్నట్లు వినికిడి. ఈ విషయంపై చూచాయగా అర్థం చేసుకున్న కోహెడ మండల పోలీస్ అధికారి సైతం సదరు నాయకులకు ఇష్టం లేకుండా నిబంధనలకు విరుద్ధంగా అన్యాయంగా పని చేయం తనవల్ల కాదని కోహెడ మండలం నుండి వెళ్ళేందుకు సిద్దపడుతున్నట్లు అందిన సమాచారం మేరకు వినికిడి.

## మల్లికార్జునస్వామికి ఎడ్లబండ్ల ఊరేగింపు



ఎడ్లబండ్ల ఊరేగింపులో దుస్తులు పంపిణీచేస్తున్న సర్పంచ్

**మర్కుక్, ఫిబ్రవరి 18 (ప్రభాతవార్త):**

శివరాత్రి పర్వదినం పురస్కరించుకొని మండల వ్యాప్తంగా ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఈ సందర్భంగా మండల పరిధిలోని నర్సన్నపేట గ్రామ శివారులో గల శ్రీ మల్లికార్జునస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం గ్రామం నుండి భక్తులు పెద్దఎత్తున డప్పుచప్పుళ్ళ మధ్య ఎడ్లబండ్ల ఊరేగింపు గ్రామం నుండి దేవాలయం వరకు వెళ్ళి ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం స్థానిక సర్పంచ్ మాధవిరాజిరెడ్డి ఎడ్లబండ్లు ఏర్పాటుచేసిన వారికి నూతన దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి యేటా శివరాత్రి పురస్కరించుకొని మల్లికార్జునస్వామి బ్రహ్మోత్సవాలు రెండు రోజుల పాటు అంగరంగ వైభవంగా జరుగుతాయన్నారు. ఆదివారం ఉదయం శివపార్వతుల కళ్యాణం, పట్నాలు వేయుట, బోనాల ఊరేగింపు, శివసత్తుల శిగాలు, పోతరాజుల విన్యాసాలు, అగ్నిగుండం దాటుట ఉంటుందన్నారు. గ్రామ ప్రజలే కాకుండా పరిసర గ్రామాల నుండి భక్తులు పెద్దసంఖ్యలో హాజరై మల్లికార్జునస్వామిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు నర్సింలు, నాయకులు రాంరెడ్డి, పర్వతాలు, మల్లేశం, ఎల్లారెడ్డి, మహిపాల్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, ఒగ్గు కళాకారులు, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

## పార్థివేశ్వరాలయంలో ప్రతాప్‌రెడ్డి పూజలు

**గజ్వేల్, ఫిబ్రవరి 18 (ప్రభాతవార్త):**



ప్రతాప్‌రెడ్డిని సన్మానించిన ఆలయ నిర్వాహకులు

మహాశివరాత్రి పర్వదినంను పురస్కరించుకొని రాష్ట్ర ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి శనివారం గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని శ్రీ పార్థివేశ్వరస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పార్థివేశ్వరస్వామికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రతాప్‌రెడ్డిని ఆలయ నిర్వాహకులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు తలకొక్కుల దుర్గాప్రసాద్, తుమ్మ శ్రీనివాస్, తలకొక్కుల లక్ష్మణ్, రైతు సమన్వయ కమిటీ సభ్యులు కుర్రె సాయిరెడ్డి, బిఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు గడియారం స్వామిచారి, మెతుకు నర్సింలు, మాజీ వార్డు కౌన్సిలర్ తుమ్మ నర్సింలు, మెతుకు సాయిబాబా, మర్రి స్వామి, ఏల్లేశం, కరుణాకర్‌రెడ్డి, ఆలయ సిబ్బంది, అర్చకులు పాల్గొన్నారు.

### కంటెంట్ జెనర్‌గా నిలిచిన కామెడీ హారర్ కార్టూన్స్

ఇంటర్నెట్ ఆధారిత కంటెంట్‌కు అత్యధిక ప్రాచుర్యం కలుగుతుండంతో భారతీయ గృహాలు కనీసం నాలుగు గంటలు వినోద వీక్షణను అనుసంధానిత తమ టీవీల ద్వారా వీక్షిస్తున్నారు. వార్షిక ఎడిషన్ అమెజాన్ ఫైర్ టీవీ స్ట్రీమింగ్ ట్రెండ్స్ నివేదిక భారతీయులు తమ ఫైర్ టీవీ ఉపకరణాలపై కంటెంట్‌ను ఏ విధంగా వీక్షించారన్నది ఇది వెల్లడిం చింది. ఈ సందర్భగా అమెజాన్ డివైజర్ ఇండియా డైరెక్టర్ అండ్ కంట్రీ మేనేజర్ పరాగ్ గుప్తా మాట్లాడుతూ అంతర్జాతీయ క్రీడల చరిత్రలో అత్యుత్తమ క్షణాలను 2022 సంవత్సరం చూపిస్తుంది.

### జేఈఈ మెయిన్‌లో ఆకాష్ బైజూస్ విద్యార్థుల ప్రతిభ

జేఈఈ మెయిన్స్ పరీక్షల మొదటి సెషన్‌లో నెల్లూరులోని ఆకాష్ బైజూ స్‌కు చెందిన నలుగురు విద్యార్థులు 99 పర్సంటైల్‌కుపైగా మార్కులను సాధించి ప్రతిన కనబరిచారని బైజూస్ రీజనల్ డైరెక్టర్ దీరజ్ మిశ్రా తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను కళాశాల యాజమాన్యం అభినందించింది.

కరీంనగర్‌లోని ఆకాష్‌బైజూస్‌కు చెందిన ముగ్గురు విద్యార్థులు 99 పర్సంటైల్‌కుపైగా మార్కులను జేఈఈ మెయిన్స్ 2023 పరీక్షల మొదటి సెషన్‌లో సాధించారు. ఈ సందర్భంగా ఆకాష్ బైజూస్ రీజనల్ డైరెక్టర్ ధీరజ్‌మిశ్రా ప్రతిభ కనబరిచిన విదా ్యర్థులను అభినందించారు.



పూజలు నిర్వహిస్తున్న మున్సిపల్ చైర్మన్ మంజులరాజనర్సు, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు సంపత్‌రెడ్డి దంపతులు



శ్రీ యోగలింగేశ్వర దేవాలయం వద్ద భక్తులకు పండ్లు, పాలు పంపిణీ చేస్తున్న అర్టీఏ సభ్యులు ఇర్షాద్





స్వామివారి ఊరేగింపు నిర్వహిస్తున్న దృశ్యం

# శివాలయాలు కిటకిట

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారం జిల్లాలోని గజ్వేల్, హుస్నాబాద్, సిద్దిపేట డివిజన్లల్లోని ఆయా గ్రామాల్లోని శివాలయాలు శివనామస్మరణతో మార్మోగాయి. జిల్లాలోని శివాలయాల్లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిర్వాహకులు తగు ఏర్పాట్లు చేశారు. తెల్లవారు జామునే నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో శివాలయాలకు తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సిద్దిపేట పట్టణంలోని కోటిలింగేశ్వరాలయం, భారత్‌నగర్, కొత్తబస్టాండ్ ప్రాంతల్లోని శివాలయాలతో పాటు శరభేశ్వరాలయంలో, హుస్నాబాద్ మండలం పొట్లపల్లి శ్రీ స్వయంభూ రాజరాజేశ్వరస్వామి, నారాయణరావుపేట మండల కేంద్రంలోని బుగ్గరాజేశ్వరాస్వామి, చిన్నకోడూరు మండలం మెట్టుపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని సలేంద్రి లోని ఆలయాలకు భక్తులు పెద్ద సంఖ్యలో ఉదయం నుంచి రాత్రి వరకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పొట్లపల్లి శ్రీ స్వయంభూ రాజరాజేశ్వరస్వామి దేవాలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించడంతో పాటు కోడెలు కట్టేసి మొక్కులు తీర్చుకున్నారు. అలాగే కొమురవెల్లి మండల కేంద్రంలోని శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. దీంతో ఆలయం భక్తులతో నిండిపోయింది. శివాలయాలను రంగు రంగుల విద్యుత్ బల్బులతో అలంకరించారు. శివ భక్తులు ఉపవాస దీక్షలు చేపట్టారు.

### స్వామి వారికి ప్రత్యేక పూజలు

సిద్దిపేట పట్టణంలోని కోటిలింగాల దేవాలయంలో స్వామి వారికి మున్సిపల్ చైర్మన్ కడవెర్గు మంజులరాజనర్సు, పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షులు కొండం సంపత్‌రెడ్డి దంపతులు మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా దంపతులు స్వామివారికి వేద పండితుల మధ్య ప్రత్యేక పూజలు, అభిషేకలు నిర్వహించి అశీర్వాదం తీసుకున్నారు. స్వామి వారి దీవేనలతో ప్రజలంతా సుబిక్షంగా ఉండాలని వారు అకాంక్షించారు. కౌన్సిలర్లు దాసరి భాగ్యలక్ష్మీ, శ్రీనివాస్ యాదవ్, అల్లకుంట కవిత, అశోక్, బింగి బాల్‌లక్ష్మీ రాజేశం, పసకుల సతీష్, అలయ డైరెక్టర్లు పాల్గొన్నారు.

### ఆర్టీఏ సభ్యులు ఇర్షాద్ ఆధ్వర్యంలో పండ్లు, పాలు పంపిణి

సిద్దిపేట జిల్లా అర్టీఏ సభ్యులు ఇర్షద్ హుస్సేన్ అధ్వర్యంలో మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా భారత్‌నగర్ 23వ వార్డులోని శ్రీ యోగలింగేశ్వర స్వామి అలయంలో భక్తులకు పండ్లు, పాలు ఉచితంగా పంపిణీ చేశారు. ప్రతి యేటా మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా ఇర్షద్ హుస్సేన్ దేవాలయం వద్ద భక్తులకు పాలు, పండ్లు ఉచితంగా పంపిణీ చేస్తున్నారు. మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా ప్రతియేటా భక్తులకు ఉచితంగా గత 11 యేండ్ల నుంచి దేవాలయం వద్ద పండ్లు పాలు పంపిణీ చేయడం సంతోషంగా ఉంటుందన్నారు. భవిష్య త్‌లో ఈ కార్యక్రమాన్ని ఇలాగే కొనసాగిస్తానని తెలిపారు. మంత్రి హరీష్‌రావు కులమతాలకు అతీతంగా చేస్తున్న సేవలను అదర్శంగా తీసుకోవడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో దేవాలయం ప్రతినిధులు పాల్గొన్నారు.



పాలమాకులలో పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

### బెజ్జంకిలో..

బెజ్జంకి మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో మంగళవారం మహా శివరాత్రి వేడుకలు వైభవంగా నిర్వహించారు. మహా శివరాత్రి సందర్భంగా మండల పరిధిలోని పలు గ్రామాల్లోని శివాలయాలు అందంగా ముస్తాబై భక్తులతో కిటకిటలాడాయి. మండలంలోని పురాతన శివాల యాలుగా పేరొందిన తోటపల్లి, బేగంపేట, గుండారం గ్రామాల్లో సర్పంచ్‌లు, గ్రామ పెద్దల అధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. లక్ష్మీపూర్, వీరాపూర్ గ్రామ శివారులో గల శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివరాత్రి పర్వదినం వేడుకల సందర్భంగా శివలాయాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారిని దర్శించుకున్నారు.

### సిద్దిపేట అర్బన్, రూరల్ మండలాలలో..

సిద్దిపేట అర్బన్, రూరల్ మండలాల పరిధిలోని ఆయా గ్రామాల్లో మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా శివాలయాలు శివనామస్మరణతో మార్మోగాయి. ఆయా గ్రామాల్లోని ఆలయాల్లో భక్తులు, ప్రజాప్రతినిధులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

### మిర్‌దొడ్డిలో..

శివరాత్రి పర్వదినం సందర్భంగా మంగళవారం మండలంలోని శివాలయాలు శివనామస్మరణతో మారుమ్రోగాయి. ఉదయం నుంచే ఆలయాలకు భక్తులు తరలిరావడంతో కిటకిటలాడాయి. మండల కేంద్రంలోని గాంధీ చౌక్ వద్ద గల పురాతన హనుమాన్ దేవాలయంలో ఉన్న లింగానికి అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే మదనానంద సరస్వతి క్షేత్రంలో శివునికి అభిషేకలతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మోతేలో రామలింగేశ్వరసా అమి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి యేటా శివరాత్రి సందర్భంగా ఆలయ ప్రాంగణంలో రెండు రోజుల పాటు జాతర కొనసాగుతుంది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేశారు. ఈ జాతర మహోత్సవానికి సుదూర ప్రాంతాల నుంచి భక్తులు వచ్చి మొక్కులు చెల్లించుకుంటారు. అల్వాలోని శివాలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. మండల పరిధిలోని ఆయా గ్రామాల్లోని శివాలయాల్లో అభిషేకాలు, ప్రత్యేక పూజలతో పాటు భక్తి భావం పూర్తి ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది.



ఉమామహేశ్వరులకు పూజలు నిర్వహిస్తున్న అర్చకులు

### తొగుటలో..

మహా శివరాత్రి సందర్భంగా మల్లన్న సాగర్‌లోని కీలగుట్ట అంజన్న..మైసమ్మ దేవాలయంలో వేములటట్టు, ఎట్టిగడ్డకిష్టాపూర్, పల్లెపహేడ్ గ్రామ భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి మైసమ్మకు బియ్యం పోశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో దాసరి ప్రశాంత్, నగేష్, కనకయ్య, శీను, అజయ్, అంజయ్యగుప్త, నరసయ్య, బైరయ్య తదితరులు పాల్గొన్నారు. కాగా మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా శనివారం తొగుట మంలంలోని రాంపూర్ కోటిలింగాల దేవాలయంలో జరిగిన రుద్రాభిషేకంలో దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్‌రెడ్డి దంపతులు పాల్గొన్నారు. కార్య క్రమంలో ఎంపిపి గాంధారి లతానరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### మధనానంద శారదా క్షేత్రంలో కన్నుల పండుగగా కళ్యాణోత్సవం

మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని శైవ క్షేత్రాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధుసూదనానంద సరస్వతి స్వామి వారి అధ్వర్యంలో మధనానంద శారదా క్షేత్రంలో ఉదయం నుంచి అఖండ భజన, అభిషేకం కార్యక్రమాలు నిర్వహించారు. అలయంలో లింగేశ్వర స్వామికి జలాభిషేకం, శనేశ్వరునికి తైలాభిషేకం నిర్వహించారు. వేద పండితుల అధ్వర్యంలో శివపార్వతుల కళ్యాణోత్యం కన్నుల పండుగగా నిర్వహించారు. స్వామి వారి పల్లకి సేవ తీర్థ ప్రసాద వితరణ నిర్వహించారు. లింగోద్భవ కాలంలో స్పటిక లింగేశ్వర స్వామికి మాధవానంద సరస్వతి స్వామి వారు ప్రత్యేక అభిషేకం, పూజలు నిర్వహించారు. జడ్పీ చైర్మన్ వేలేటీ రోజాశర్మతో పాటు పలువురు ప్రముఖులు అలయంలో స్పటిక పూజలు నిర్వహించారు. సాయంత్రం దీపోత్సవం కార్యక్రమం నేత్ర పర్వాంగా కొనసాగింది. వేలాది మంది భక్తులతో అలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. శివరాత్రి పర్వదిన సందర్భంగా మండలంలోని శైవ క్షేత్రాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

### నాచగిరిలో..

**వర్గల్, ఫిబ్రవరి 18 (ప్రభాతవార్త):**

శ్రీ నాచగిరి లక్ష్మీనృసింహ్మాస్వామి క్షేత్రంలో గల శివాలయములో మహాశివరాత్రి పర్వదినంను పురస్కరించుకొని శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి రుద్రాభిషేకం, బుధ, గురు, శుక్ర, శని హోమములు ఏకాదశ రుద్ర హవనం, సాయంత్రం 5 గంటలకు శివపార్వతుల కళ్యాణ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. రాత్రి 10 గంటల నుండి బిల్వ భద్ర పుష్ప పూజలు అశేష భక్తజనం మధ్య ఘనంగా నిర్వహించారు.

### ప్రతి ఒక్కరూ భక్తి మార్గాన్ని అలవర్చుకోవాలి

**నంగునూర్, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త :**

ప్రతి ఒక్కరూ భక్తి మార్గాన్ని అలవర్చుకొని శివుని కృపకు పాత్రులు కావాలని మాజీ ఎంపిపి జాప శ్రీకాంత్‌రెడ్డి, ఎఎంసి చైర్మన్ రాగుల సారయ్య, అయిల్‌ఫామ్ రైతు వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎడ్ల సోమిరెడ్డిలు అన్నారు. శనివారం మండల పరిధిలోని పాలమాకుల, ఖాతా శివాలయాలలో మహా శివరాత్రి ఉత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి వ్యక్తి భక్తి మార్గాన్ని ఎంచుకోవాలన్నారు. వెయ్యి సంవత్సరాల పురాతన అలయ పునరుద్దరణకు రాష్ట్ర అర్థిక, అర్యోగ శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు కృషి చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ కోల రమేష్‌గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, బెదురు తిరుపతి, వర్ధోలు వేణుచక్రవర్తి, వేల్పుల ఐలయ్య, పరమేశ్వర్, రవి, లింగం, వెంకట్, ఓజాల్, కనకరాజు, రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

### ప్రారంభమైన ఉమామహేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

**మర్కుక్, ఫిబ్రవరి 18 (ప్రభాతవార్త):** శివరాత్రి పర్వదినం పురస్కరించుకొని మండల పరిధిలోని అంగడికిష్టాపూర్‌లో శ్రీ ఉమామహేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు సర్పంచ్ లక్ష్మిరాములుగౌడ్, ఆలయ చైర్మన్ బల్లి శ్రీనివాస్‌గుప్త, ఆలయ భక్తబృందం ఆధ్వర్యంలో శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. గణపతి పూజ, పుణ్యాహావాచనం, అం కురార్పణ, ఋుత్విక్వరణము, మృత్సాహంగా, గ్రహనం, నందివాహన సేవ, తీర్థప్రసాద వితరణ నిర్వహించారు. ఆదివారం ఉదయం ప్రాతకాల పూజ, అభిషేకం, మూలమంత్ర హవనం, నందివాహన సేవ, హారతి, తీర్థప్రసాద వితరణ, సోమవారం ప్రాతకాల పూజ, అభిషేకం, స్థాపిత దేవతా పూజ, హవనం, నందివా హన సేవ, ఉదయం 11.35 గంటలకు శ్రీ ఉమామహేశ్వరస్వామి కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. భక్తులు పెద్దసంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకోవాలని కోరారు.



నర్సింగరావు మృతదేహాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

## మద్యం మత్తులో కిందపడి వ్యక్తి మృతి

**ములుగు, ఫిబ్రవరి 18 (ప్రభాతవార్త):**

మద్యానికి బానిసై ఏమీ తినకుండా నిరంతరంగా మద్యాన్ని సేవించి సొమ్మసిల్లి పడిపోయి వ్యక్తి మృతిచెందిన సంఘటన ములుగు మండలం వంటిమామిడిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని క్షీరసాగర్ గ్రామానికి చెందిన ఎడ్ల నర్సింగరావు(30) వ్యవసాయం చేసుకుంటూ జీవనం గడిపేవాడు. మద్యానికి బానిసై గత మూడు నాలుగు రోజులుగా ఏమి తినకుండా మద్యం సేవించాడు. శుక్రవారం రోజు సాయంత్రం తన పొలం వద్దకు వెళ్ళి వస్తానని తన భార్యకు చెప్పి వెళ్ళగా రాత్రి వరకు ఇంటికి రాకపోవడంతో అతనికి భార్య ఫోన్ చేసింది. అతడు ఫోన్ లిఫ్ట్ చేయలేదు. రాత్రి పొలం వద్దనే ఉండి ఉంటాడని అనుకున్నారు. శనివారం ఉదయం 11 గంటల సమయంలో ఎడ్ల నర్సింగరావు వంటిమామిడిలో ఓ ప్రైవేట్ నర్సరీ వద్ద శవమై పడి ఉండడాన్ని గమనించిన స్థానికులు వారి కుటుంబసభ్యులకు సమాచారం అందించారు. ఏమి తినకుండా మద్యం సేవించడం వల్లే కిందపడి చనిపోయాడని మృతుని భార్య ఎడ్ల సుప్రియ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం గజ్వేల్ ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు ఎస్ఐ రంగ కృష్ణ తెలిపారు.

## భక్తులకు ఖయ్యూమ్ పళ్లు పంపిణీ

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్‌లో ఉపవాసదీక్షలు విరమిం చిన భక్తులకు సామాజిక కార్యకర్త ఎం.అబ్దుల్‌ఖయ్యూమ్ పళ్లు పంపిణీ చేశారు. శివరాత్రి సందర్భంగా లింగాలకుంటలోని స్వయంభూశ్రీనాగలింగే శ్వరస్వామి దర్శనానికి భక్తులు పెద్దసంఖ్యలో వచ్చారు. శివున్ని దర్శించుకొని ఉదయం నుంచి చేపట్టిన ఉపవాసదీక్షను విరమించారు. ఈసందర్భంగా ఘట్‌కే సర్‌కు చెందిన ఎం.ఎ.ఖయ్యూమ్ ఆధ్వర్యంలో క్తులకు అరటిపళ్లు, ఖర్జూరాలు, పళ్లరసాలు, నీటిబాటిళ్లను పంపిణీ చేశారు. పళ్ల ధరలను వ్యాపారులు పెంచడం తో నిరుపేదలు కొనుగోలు చేయలేని స్థితిలో ఉన్నారని దీక్షవిరమిం చిన భక్తులు తన వంతుగా పళ్లు అందజేసి సేవా కార్యక్రమం చేశానని ఆయన పేర్కొన్నారు.

### నోవో నార్డిస్క్ ఇండియా ప్రపంచ వార్షికోత్సవం

భారతదేశంలోని నోవో నార్డిస్క్ సంస్థ 100వ గ్లోబల్ వార్షికోత్సవాన్ని ఒక గ్రాండ్ ఈవెంట్‌లా జరుపుకుంది. మధుమేహం, హేమోఫిలియా మరియు దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వ్యక్తులకు డ్రైవింగ్ చెం జ్ ఫర్ జనరేషన్స్ ప్రచారం ద్వారా సంరక్షణ అందించడానికి దాని నిబద్ధతను పునరుద్ఘాటించింది. ఈ సందర్భగా కమ్యూనిటీ సేవ కోసం స్వచ్ఛందంగా సమానికి తిరిగి ఇచ్చేలా ఉద్యోగులను ప్రోత్సహించే లక్ష్యంతో కంపెనీ డిజిటల్ ఉద్యోగుల కమ్యూనిటీ ఔట్రీచ్ పోర్టల్ ప్రారం భించింది.



ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న మంత్రి హరీష్‌రావు

## జర్నలిస్టుల ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపన

**నారాయణఖేడ్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:** జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని రాష్ట్ర ఆర్థిక, వైద్య శాఖ మంత్రి తన్నీరు హరిష్‌రావు అన్నా రు. శనివారం నారాయణఖేడ్ మున్సిపాలిటీ పరిధిలోని ఎంపీడీఓ కార్యాలయం వద్ద ఖేడ్ నియోజకవర్గంలోని 116 మంది జర్నలిస్టులకు రూ.6.26 కోట్లతో కేటా యించినఇళ్ల స్థల నిర్మాణానికి భూమి పూజ చేశారు. అనంతరం జర్నలిస్టులకు ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి హరిష్‌రావు మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని అన్నారు. మన ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్రంలోని జర్నలిస్టులకు ప్రతి ఒక్కరికి ఇళ్ళు నిర్మించే విధంగా కృషి చేస్తున్నారని అన్నారు. జర్నలిస్టులకు అన్ని రాష్ట్రాల కన్నా మన తెలంగాణ రాష్ట్రంలోనే అత్యధి కంగా 25 వేల అక్రిడేషన్‌లు ఇచ్చామన్నారు. జర్నలిస్టుల కొరకు ఉచితంగా కార్పోరేట్ ఆసుపత్రుల్లో వైద్యం చేయించుకునేందుకు వైద్యసదుపాయం కల్పించా మన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి, అందోలు ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్, జిల్లా పరిషత్ ఛైర్మన్ మంజుశ్రీ జైపాల్‌రెడ్డి, సంగారెడ్డి జిల్లా కలెక్టరు డాక్టరు శరత్, జేసీ వీరారెడ్డి, ఆర్డీఓ అంబాదాస్ రాజేశ్వర్, తహాశీల్దార్ మురళీ, ఎంపీడీఓ వెంకటేశ్వర్‌రెడ్డి, నారాయణఖేడ్ జడ్పీటీసీ సభ్యురాలు లక్ష్మిబా యి రవీందర్‌నాయక్, మున్సిపల్ ఛైర్మన్ రుబీనాబేగం నజీబ్, వైస్ ఛైర్మన్ పరశు రాం, మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ విజయ్ బుజ్జీ, సత్యపాల్‌రెడ్డి, నారాయణఖేడ్ మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు జగదీశ్వర్‌చారి, ఎంపీపీ తన యుడు రమేష్ చౌహాన్, జర్నలిస్టులు శ్రీకాంత్ కులకర్ణి, రవీందర్ శెట్కార్, అమృతం, సంజీవ్ కుమార్, మధుసూదన్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, అలీం, నియోజకవర్గం లోని జర్నలిస్టు లు, తదితరులు పాల్గొన్నారు.

## సంస్కృతి టౌన్‌షిప్‌లో దశలవారీగా సమస్యలను పరిష్కరిస్తా

### కౌన్సిలర్ హరిప్రసాద్‌రావు

**ఘట్‌కేసర్ రూరల్, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:** సంస్కృతి టౌన్‌షిప్ కాలనీలో నెలకొన్న సమస్యలను దశలవారిగా పరి ష్కస్తున్నట్లు మున్సిపల్ కౌన్సిలర్ టౌన్‌షిప్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు బెజ్జంకి హరిప్రసాద్‌రావు అన్నా రు. పోచారం మున్సిపల్ పరిధిలోని సంస్కృతి టౌన్‌షిప్ కాలనీలో శనివారం కౌన్సిలర్ పర్యటించి ఎస్‌టీపీ పనితీ రుపై ఆరా తీశారు. గత కొన్ని సంవత్సరాలుగా ఎస్‌టీపీని శుభ్రం చేయకపోవడంతో చెత్తచెదారంతో కూడుకుపోయిం దని అన్నారు. ఎస్‌టీపీని శుభ్రం చేయించేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టౌన్‌షిప్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.



దొడ్డి కొమురయ్య విగ్రహావిష్కరణ పోస్టర్‌ను విడుదల చేస్తున్న దృశ్యం

## విగ్రహావిష్కరణ పోస్టర్‌ను విడుదల

**సదాశివపేట, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:**

సంగారెడ్డి జిల్లాలో ఈ నెల 26న నిర్వహించే దొడ్డి కొమురయ్య విగ్రహ ఆవిష్కరణ, జిల్లా కురుమ సంఘం భవన భూమి పూజ కార్యక్రమం పోస్టర్, ఆహ్వాన పత్రికలను ఆవిష్కరించిన ఎమ్మెల్సీ రాష్ట్ర కురుమ సం ఘం అధ్యక్షులు శ్రీ యెగ్గె మల్లేశం కురుమ, రాష్ట్ర కురుమ సంఘం నాయకులు క్యామ మల్లేశంకురుమ, కురుమ సంఘం సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు నగేష్‌కురుమ, జిల్లా కురుమ యువత అధ్యక్షులు ప్రవీణ్‌కుమా ర్‌కురుమ, గొర్రెల పెంపకం దారుల సహకార సంఘం ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ డైరెక్టర్లు అంబారీ ఈశ్వరయ్యకురుమ, పెద్దగొల్ల నగేష్‌కు రుమ, జిల్లా నియోజకవర్గ కురుమ యువత అధ్యక్షులు సోమశేఖర్‌కు రుమ, కురుమ కుల సోదరులు మల్లయ్యకురుమ, మాజీ సర్పంచ్ సంగ య్య కురుమ, రమేష్, కుమార్, మల్లేశం, రవికురుమ, రాములు కురుమ, కురుమ సంఘం పెద్దలు పాల్గొన్నారు.

## దేవాలయ నిర్మాణానికి రూ.51,116లు విరాళం

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:**

ఘట్‌కేసర్ మండలం చౌదరిగూడ అనుబంధ గ్రా మం మక్తాలో నిర్మించతలపెట్టిన శ్రీఉజ్జయినిమ హంకాళీ-శివాలయం దేవస్థానం పునర్నిర్మాణం కోసం 4వ వార్డున భ్యురాలు బండ్లగూడెం వాణీ నాగేశ్‌గౌడ్ రూ.51,116లు విరాళంగా అందజేశా రు. శివరాత్రి సందర్భంగా శనివారం ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు తన నివాసానికి రాగా వారికి గుడి నిర్మిణానికి తన వంతుగా రూ.51,116లను ఇచ్చారు. మక్తాలో ఆలయాల అభివృద్ధికి ఎల్లప్పు డూ తమ వంతు సహకారం అందిస్తామని దాతలు ముం దుకువచ్చి అమ్మవారి గుడి కోసం తమ వంతు విరా ళాలు ఇవ్వాలని ఆమె కోరారు. ఆలయ నిర్మాణ కమి టీ సభ్యులు చింతపంటి రాములు, ముంత జంగ య్య, బైరు పాండుగౌడ్‌లకు విరాళం అందజేశారు.

### ఎయిర్‌పోర్ట్‌లో లాంజ్ సేవలు అందిస్తోన్న ఎన్‌కమ్ హాస్పిటాలిటీ

విమాన ప్రయాణికుల సంఖ్య మనదేశంలో రోజురోజుకి పెరుగుతుంది. అదే సమయంలో విమానాశ్రయాలలో ప్రయాణికులకు అందించాల్సిన సేవలు కూడా పెరిగాయి. ఈ నేపథ్యంలో ఇన్నాళ్లు ప్రయాణికకులకు సేవలు అందించిన లాంజ్‌లు ఇకనుంచి వారికి ఆతిథ్య సేవలు అందిం చేలా రూపాంతరం చెందుతున్నాయి. హైదరాబాద్ ప్రయాణికుల డిమాండ్‌ను తీర్చడానికి ఎన్‌కమ్ రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ విమానా శ్రయంలో రెండు లాంజ్‌లను నిర్వహిస్తుంది. ఈ లాంజ్‌లతో ప్రయాణికులు ఇప్పుడు ప్రత్యేకమైన సేవలను వినియోగించుకుంటున్నారు.

